1 YEAR HAPPY WORK ANNIVERSARY...

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 30 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 30 january 2025 PAGES : 8 PRICE : 5/-


## రిపబ్లిక్‌డే పెరేడ్‌లో దేశాన్ని ఆకట్టుకున్న


# ఏపీ శకటం



- 30 ఏళ్ల తర్వాత ఏపీకి అవార్డు
- ఏటికొప్పాక బొమ్మల రాజసానికి దక్కిన గౌరవం
- జ్యూరీ అవార్డు ప్రకటించిన కేంద్రం
- అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**అమరావతి**

దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్యపద్‌లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ పెరేడ్‌లో భాగంగా ప్రదర్శించిన శకటాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ శకటానికి కేంద్ర ప్రభుత్వం జ్యూరీ అవార్డు ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని చేతి వత్తుల కళా ప్రాముఖ్యతను చాటుతూ, ఆంధ్ర రాష్ట్ర వారసత్వ సంప్రదాయానికి ప్రతీకగా ఉన్న ఏటి కొప్పాక బొమ్మలతో రూపొందించి, ప్రదర్శించిన శకటం రిపబ్లిక్ డే పెరేడ్ ఉత్సవాలకే హైలెట్‌గా నిలిచి యావత్ దేశ ప్రజలందరి దష్టిని ఆకర్షించింది. సామాజిక మాధ్యమాల్లో సైతం లక్షలాది మంది ఈ శకటానికి మంత్రముగ్ధులై, ప్రశంసలతో ముంచెత్తారు. రాష్ట్రంలో చేతివత్తులు, హస్తకళలకు జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో విస్తత ప్రచారం తీసుకురావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఈ శకటాన్ని రూపొందించింది. శకటం ముందు వినాయకుడు, - మిగతా3లో



## ఫిబ్రవరి 5న ఆప్ పోతుంది..

# బీజేపీ వస్తుంది

- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీదే విజయం
- ఢిల్లీ ప్రజలు ఇంటింటికి నల్లా నీళ్లు కావాలి
- ట్యాంకర్ మాఫియా నుంచి విముక్తి కల్పించాలని కోరుకుంటున్నారు
- అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించేలా మ్యానిఫెస్టో ఉన్నది
- ఢిల్లీలో ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారం

## నేటి నుంచి ఏపీలో

# వాట్సాప్ సేవలు

- అందుబాటులో 161 సేవలు
- వివిధ రకాల సర్టిఫికెట్లు సులభంగా పొందే అవకాశం
- అయితే ఇందుకు సంబంధించి ప్రత్యేక నంబర్ కేటాయించాల్సి ఉంది
- వాట్సప్ గవరర్నెన్స్ సేవలపై సమీక్షించిన సీఎం చంద్రబాబు
- నేటి నుంచే రాష్ట్రంలో వాట్సాప్ ద్వారా 161 రకాల సేవలు...
- నేడు వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ప్రారంభించనున్న మంత్రి లోకేశ్



**అమరావతి**

దేశంలోనే తొలిసారిగా... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌరసేవలు అందించేందుకు, ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వాట్సప్ గవర్నెన్స్ సేవలు గురువారం నుంచి అందుబాటులోకి రానున్నాయి. వాట్సప్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మొదటి దఫాలో 161 సేవలు పౌరులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ నంబరు వన్‌స్టాప్ సెంటర్‌లా పనిచేస్తుంది. తొలిదశలో ఇందులో 161 రకాల సేవలు అందించనున్నారు. భవిష్యత్తులో వీటిని మరింత విస్తృతం - మిగతా3లో



## జగన్ హయాంలో

# విద్యా వ్యవస్థ నాశనం

- అసర్ నివేదికపై మంత్రి నారా లోకేష్ స్పందన..
- ప్రచారంలో మేనమామ అని చెప్పుకున్న జగన్, వాస్తవానికి కంసమామ అని మరోసారి రుజువైంది
- పబ్లిసిటీ కోసం వందల కోట్లు ఖర్చు చేశారే తప్ప విద్యా ప్రమాణాలు పెంచే కనీస చర్యలు తీసుకోలేదని విమర్శించారు
- గత ప్రభుత్వపు పాలకులు అడ్డగోలు జీవోలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారు
- అసర్ నివేదికతో విద్యావ్యవస్థలో విధ్వంసం బయటపడింది

**అమరావతి**

జగన్ రెడ్డి పాలనలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో జరిగిన విధ్వంసం జాతీయ సర్వే సంస్థ అసర్ నివేదికతో బయటపడిందని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. ప్రచారంలో మేనమామ అని చెప్పుకున్న - మిగతా3లో






## కుంభమేళాలో అపశృతి



- అమృత స్నానం కోసం పోటెత్తిన భక్తులు..
- సెక్టార్-2లో తొక్కిసలాట
- కుంభమేళా తొక్కిసలాటలో 30 మంది మృతి
- సెక్టార్-2 ప్రాంతంలో ఓచోట బారికేడ్ తీసినప్పుడు భక్తులు ఒక్కసారిగా ముందుకు తోసుకొచ్చారు..
- ఈ 45 రోజుల్లో ఏ రోజులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం

## క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి

- రూ.16,300 కోట్లతో నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్
- ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వావలభనం సాధించడం, ఖనిజాల దిగుమతులపై ఆధారపడటం తగ్గించడం కేంద్రం లక్ష్యం
- ఈ రంగంలో ఎదురవుతున్న సవాళ్లను సమర్ధవంతంగా అధిగమించేందుకు ప్రభుత్వం గత రెండేళ్లుగా పలు చర్యలు
- కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్



# కుంభమేళాలో తొక్కిసలాట బాధాకరం

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందన

**అమరావతి**

ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట దుర్ఘటనలో 20 మంది వరకు యాత్రికులు చనిపోయినట్లు వార్తలు వచ్చాయి. ఈ తొక్కిలాట ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ ఘటన చాలా బాధాకరమని, 20 మంది చనిపోవడం ఆవేదనకు గురి చేసిందన్నారు. మౌని అమావాస్య సందర్భంగా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించేందుకు కోట్లాది మంది భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట చోటు చేసుకోవడం బాధాకరమన్నారు. ఇదొక దురదృష్టకర ఘటన అని పవన్ పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కుంభమేళాకు వెళ్లిన వారు అధికారుల సూచనలు పాటిస్తూ, - మిగతా3లో



# నేటి నుంచి ఏపీలో వాట్సప్ సేవలు

-మొదటిపేజీ తరువాయి

చేయనున్నారు. ప్రభుత్వం ఏదైనా సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలంటే... ఈ వాట్సప్ ఖాతా ద్వారా సందేశం పంపిస్తుంది. ఉదాహరణకు మీ ప్రాంతంలో విద్యుత్తు సబ్‌స్టేషన్ల మరమ్మతుల కారణంగా.. ఫలానా సమయంలో విద్యుత్తు సరఫరా ఉండదు. మీ ప్రాంతంలో ఈ అభివద్ధి పనులు జరుగుతున్నాయి" లాంటి సమాచారాన్ని ఒకేసారి కోట్లమందికి చేరవేస్తారు. ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు ఏవైనా ఇవ్వాలనుకుంటే.. ఈ నంబరుకు మెసేజ్ చేస్తే... వెంటనే వారికి ఒక లింక్ వస్తుంది.

అందులో సంబంధిత వ్యక్తి పేరు, ఫోన్ నంబరు, చిరునామా పొందుపరిచి.. వినతిని టైప్ చేస్తే సరిపోతుంది. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నంబరు వస్తుంది. దాని ఆధారంగా తాము ఇచ్చిన వినతి పరిష్కారం ఎంతవరకూ వచ్చింది? ఎవరివద్ద ఉందనేది తెలుసుకోవచ్చు. తమ పరిధిలో మురుగు కాలవల లీకేజీలు, రోడ్ల గుంతలు వంటివి ఫొటోలు తీసి పెట్టొచ్చు. వాతావరణ కాలుష్యంపైనా ఫిర్యాదులు చేయొచ్చు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివద్ధి కార్యక్రమాలకు అర్హతలు, పథకాల లబ్ధి గురించి ఈ వాట్సప్ నంబరుకు మెసేజ్ చేసి తెలుసుకోవచ్చు. రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సప్‌లో పంపిస్తారు.



అందులో నుంచి మీకు కావాల్సిన ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని, అక్కడే టికెట్లు, వసతి సహా అన్నీ బుక్ చేసుకోగలరు. విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నులు ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించొచ్చు. ట్రేడ్ లైసెన్సులు పొందొచ్చు. దేవాలయాల్లో దర్శనాల స్లాట్ బుకింగ్, వసతి బుకింగ్, విరాళాలు పంపడం వంటివి చేయొచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డుల యాక్సెస్, వివిధ సర్టిఫికెట్లు పొందొచ్చు.

రెండవ విడతలో మరిన్ని సేవలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది. మొదటి విడతలో భాగంగా దేవాదాయ, ఎనర్జీ, ఏపీఎస్ ఆర్టీసీ, రెవెన్యూ, అన్న క్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ వంటి వివిధ శాఖల్లో సుమారు 161 రకాల సేవలను ప్రవేశపెట్టనుంది.

దేశంలోనే మొదటిసారి వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశ పెడుతున్నామని, ధృవపత్రాల కోసం పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి ఇక స్వస్తి పలకనున్నామని ముఖ్యమంత్రి అన్నారు. అదే విధంగా పౌరుల సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని, ఆ దిశగా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోరెన్సిక్, సైబర్ సెక్యూరిటీని బలోపేతం చేయాలని సూచించారు.

వాట్సాప్ ద్వారా సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది అక్టోబర్ 22న మెటాతో ఒప్పందం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌ను డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో అగ్రగామిగా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్న తరుణంలో పాలన, ప్రభుత్వ సేవలను పౌరులకు వేగవంతంగా అందజేయడానికి ఈ విధానం సులభతరం కానుంది.

# జగన్ హయాంలో విద్యా వ్యవస్థ నాశనం

-మొదటిపేజీ తరువాయి

జగన్, వాస్తవానికి కంసమామ అని మరోసారి రుజువైందని అన్నారు. పబ్లిసిటీ కోసం వందల కోట్లు ఖర్చు చేశారే తప్ప విద్యా ప్రమాణాలు పెంచే కనీస చర్యలు తీసుకోలేదని విమర్శించారు. 2018లో నాటి టీడీపీ హయాంలో మెరుగ్గా ఉన్న ప్రభుత్వ విద్యా ప్రమాణాలు వైసీపీ పాలనలో ఎలా దిగజారాయో అసర్ నివేదిక స్పష్టంగా వెల్లడించిందని తెలిపారు

గత ప్రభుత్వపు పాలకులు అడ్డగోలు జీవోలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారన్నారు. అక్షరాలు, అంకెలు కూడా గుర్తుపట్టలేని స్థితిలో విద్యార్థులు ఉన్నారని, స్కూళ్లలో తాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని విమర్శించారు. ఎనిమిదో తరగతి విద్యార్థుల్లో దాదాపు సగం మంది రెండో తరగతి పుస్తకాలు కూడా సరిగా చదవలేని స్థితిలో ఉన్నారని, విధ్వంసానికి గురైన విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు ఏడు నెలలుగా అనేక చర్యలు తీసుకున్నానని వివరించారు. నిరంతరం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలు తెలుసుకుంటూ అనేక మార్పులకు నాంది పలికానని చెప్పారు.

దేశంలోని విద్యా ప్రమాణాలపై యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ వెలువడడం తెలిసిందే. 2022–24 మధ్య కాలంలో ఏపీలో విద్యా ప్రమాణాలు దిగజారాయని అసర్ స్పష్టం చేసింది. దీనిపై ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. జాతీయ సర్వే సంస్థ అసర్ నివేదికతో జగన్ రెడ్డి గారి పాలనలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో జరిగిన విధ్వంసం బయటపడిందని తెలిపారు.



ఆయన ప్రచారానికి మేనమామ, వాస్తవానికి కంసమామ అని మరోసారి రుజువైందని ఎద్దేవా చేశారు. పబ్లిసిటీ కోసం వందల కోట్లు ఖర్చు చేశారే తప్ప విద్యా ప్రమాణాలు పెంచే కనీస చర్యలు తీసుకోలేదని తేటతెల్లం అయ్యిందని లోకేశ్ విమర్శించారు. "2018లో నాటి టీడీపీ హయాంలో మెరుగ్గా ఉన్న ప్రభుత్వ విద్యా ప్రమాణాలు వైసీపీ పాలనలో ఎలా దిగజారాయో అసర్ నివేదికలో స్పష్టంగా వెల్లడించింది. అడ్డగోలు జీవోలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల మూసివేత, అక్షరాలు, అంకెలు గుర్తుపట్టలేని స్థితిలో విద్యార్థులు, తగ్గిన హాజరు శాతం, తాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం... ఇలా అనేక అంశాలు గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని ఎండగడుతున్నాయి. ఎనిమిదో తరగతి విద్యార్థుల్లో దాదాపు సగం మంది రెండో తరగతి పుస్తకాలు సరిగా చదవలేని పరిస్థితి నెలకొంది.

విధ్వంసానికి గురైన విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు గత ఏడు నెలలుగా అనేక చర్యలు తీసుకున్నాను. నిరంతరం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలు తెలుసుకుంటూ అనేక మార్పులకు నాంది పలికాను. ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు అని పక్కా లెక్కలు తీయడం దగ్గర మొదలుపెట్టి... మారుతున్న కాలానికి తగ్గట్టుగా పాఠ్యప్రణాళిక సిద్ధం చేయడం, విలువలతో కూడిన విద్య, విద్యార్థులను క్రీడలతో సహా ఇతర రంగాల్లో ప్రోత్సహించే గైడెన్స్ ఇవ్వడం, కనీస మౌలికవసతులు కల్పించడం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం వరకూ అనేక అంశాలపై దృష్టి పెట్టి పనిచేస్తున్నాం.

త్వరలోనే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందించి ప్రజలు, విద్యావేత్తల అభిప్రాయాలు తెలుసుకోబోతున్నాం" అని మంత్రి నారా లోకేశ్ వివరించారు. ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారో తెలుసుకుని, మారుతున్న కాలానికి తగ్గట్టుగా పాఠ్యప్రణాళిక సిద్ధం చేయడం, విలువలతో కూడిన విద్య అందించే ప్రయత్నాలు చేయడం ప్రారంభించామన్నారు. విద్యార్థులకు క్రీడలతో సహా ఇతర రంగాల్లో కూడా గైడెన్స్ ఇవ్వడం, పాఠశాలలో కనీస మౌలికవసతులు కల్పించడం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం మొదలైన అనేక అంశాలపై దృష్టి పెట్టి పనిచేస్తున్నామన్నారు. త్వరలోనే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందించి ప్రజలు, విద్యావేత్తల అభిప్రాయాలు తెలుసుకోబోతున్నామని లోకేష్ ప్రకటించారు.

# ఏపీలో ఏం జరుగుతోంది

**విజయవాడ :** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకనే సంక్షేమ పథకాలను అమలు చేయలేదని చంద్రబాబు చెబుతున్నారు. రేపు జగన్ కూడా అలా అనరన్న గ్యారంటీ లేదు. చంద్రబాబు చెప్పినట్లు వరసగా అధికారం ఎవరికి ఇవ్వకపోయినా అభివృద్ధి పథకాలు ఆగిపోతాయి. అందులో ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేక రాజకీయాలున్నాయి. అందుకు రాజకీయ నేతలే కారణం. వ్యక్తిగత కక్షలతో ఏపీలో రాజకీయాలు చేసుకునే వారు ఎక్కువగా ఉన్నారు. ఇందులో ఎవరూ మరొకరికంటే తక్కువ కాదు. వైసీపీ అధికారంలో ఉండగా కమ్మ సామాజికవర్గం వారి ఆర్థిక మూలాలను చెరిపేయడానికి జగన్ ప్రయత్నించారు. అందులో నిజం లేకపోలేదు. ఎందుకంటే టీడీపీకి ఆర్థికంగా సాయం చేయగలిగిన వారిని ఆర్థికంగా లేవనివ్వకుండా కొట్టగలిగితే తాను ఎన్నికలలో సులువుగా విజయం సాధించాలని భావించి ఆ పనికి దిగారు. ఎన్ని విమర్శలు వచ్చినా జగన్ ఆ విషయంలో మాత్రం వెనక్కు తగ్గలేదు. అలాగే చంద్రబాబు 2014లో మొదలు పెట్టిన అనేక అభివృద్ధి పనులను తాను అధికారంలోకి రాగానే నిలిపేశారు. రాజధాని అమరావతి నిర్మాణాన్ని పూర్తిగా నిలిపేశారు. అమర్ రాజా వంటి కంపెనీలపై దాడులు చేశారు. పలు కంపెనీలు వెనక్కు పంపేలా చేశారు. ఎందుకంటే జగన్ ప్రాధాన్యతలు వేరు. ఆయన పూర్తిగా సంక్షేమంపైనే ఆధారపడి పాలన ఐదేళ్ల పాటు సాగించారు. తనకంటూ ఒక ప్రత్యేక ఓటు బ్యాంకు ఏర్పాటవుతుందని, తద్వారా తన గెలుపు మరోసారి సాధ్యమవుతుందని భావించారు. అందుకే ఆయన సంక్షేమ పథకాలకు దాదాపు ఐదున్నర లక్షల కోట్ల రూపాయలు లబ్దిదారులకు అందచేశారు. అప్పులు తెచ్చి మరీ సంక్షేమాన్ని అమలు చేయడానికి జగన్ ఏమాత్రం వెనకాడలేదు.. ఇక చంద్రబాబు అధికారంలోకి వచ్చీ రాగానే తన ప్రయారిటీ ఇదీ అని చెప్పకనే చెప్పారు. అమరావతి, పోలవరం నిర్మాణం తొలి ప్రాధాన్యత అని ఆయన చెప్పారు. అలాగే వాటికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. కానీ సంక్షేమానికి తన వద్ద డబ్బుల్లేవంటున్నారు. ఈయన ప్రాధాన్యతలు ఇవీ. జగన్ పెట్టిన పలు సంక్షేమ పథకాలకు పేరు మార్చారు. అంతే కాదు ఆరోగ్య శ్రీ వంటి పథకాలను కూడా ఎత్తివేయడానికి బీమా పథకాన్ని తెచ్చే యోచనను చంద్రబాబు చేశారు. అయితే ఎన్నికలకు ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి



చంద్రబాబుకు తెలియదా? అంటే అంతా తెలుసు. కానీ గెలుపు కోసం అలివికాని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం తానేమీ చేయలేనని అర్థం చేసుకోవాలంటూ జనాన్ని కోరుతున్నారు. జనం మాత్రం మొన్నటి వరకూ తమ బ్యాంకు ఖాతాల్లో ఏదో ఒక పథకం ద్వారా ప్రభుత్వం నుంచి డబ్బులు పడేవి. అయితే గత ఏడు నెలలుగా అవి అందడం లేదు. సహజంగా ఒకవర్గం ప్రజల్లో ఇది అసంతృప్తి ఎక్కువగానే ఉంది. వారంతా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓట్లు వేసే వారే. కానీ ఎక్కువ మంది చంద్రబాబు ఆలోచనను కూడా సమర్థిస్తున్నారు. సంక్షేమం పేరుతో అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తే ఎలా? రాష్ట్రం ఇక ఎప్పుడు డెవలెప్ అవుతుంది? తమ తర్వాత తరం ఇబ్బందులు పడాల్సి వస్తుందోనన్న ఆందోళన ఎక్కువ మంది ప్రజల్లో ఉందని కూడా అంతే నిజం. అందుకే ఏపీలో ప్రభుత్వం మారినా ఒకరి పాలనపై మరొకరు సాకులు చెప్పుకుంటారు. వారిపై నెపం నెట్టే ప్రయత్నం చేస్తారు. ఇది ఫిక్స్.. ఇందులో ఏమాత్రం మార్పు ఉండదు. ఎన్నికలకు ముందు ఒకరీతిలో.. ఎన్నికల తర్వాత మరొక తీరులో వ్యవహరించడం ఏపీ పొలిటికల్ లీడర్స్ అందరికీ వెన్నతో పెట్టిన విద్య. మధ్యలో మాత్రం మోసపోయేది జనం మాత్రమేనన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. మరి ఏపీని ఇక ఎవరూ బాగుపర్చే అవకాశం లేదా?

## రిపబ్లిక్‌డే పెరేడ్‌లో దేశాన్ని ఆకట్టుకున్న ఏపీ శకటం

-మొదటిపేజీ తరువాయి

చివర కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఎత్తైన రూపాలతో, ఇరువైపులా బొబ్బిలి వీణలు, తెలుగువారి కట్టుబొట్టు ప్రతిభింభించేలా అమర్చిన ఏటికొప్పాక బొమ్మల కొలువుతో శకటం ఆద్యంతం ఆకట్టుకుంది. శకటం నడుస్తున్నంత సేపు ఏటి కొప్పాక బొమ్మల ప్రాశస్త్యాన్ని చాటుతూ "బొమ్మలు బొమ్మలు ఏటికొప్పాక బొమ్మలు, ఆంధ్రప్రదేశ్ బొమ్మలు, ఇవి విద్యను నేర్పే బొమ్మలు, వినోదాల బొమ్మలు, భక్తి చాటే బొమ్మలు, హస్తకళల హంగులు, సహజ ప్రకతి రంగులు" అంటూ సాగే గీతంతో ప్రజలందరి హదయాలను దోచుకుంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు సైతం ఈ శకటం మనోహరమైన రూపాన్ని చూసి పులకించిపోయారు. అలాగే నెటిజన్లు సైతం ఏపీ ప్రదర్శించిన ఏటి కొప్పాక బొమ్మల శకటాన్ని పెద్ద ఎత్తున సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసుకున్నారు. చాలా మంది నెటిజన్లు తమ సామాజిక మాధ్యమ సాధనల్లో తమ డీపీలుగా కూడా ఈ శకటాన్ని ప్రదర్శించారు. ఓటింగ్‌లో కూడా పెద్ద ఎత్తున ఏటికొప్పాక శకటానికి మద్దతు పలికారు.

**30 సంవత్సరాల తర్వాత..**

దేశ రాజధానిలో జరిగే గణతంత్ర దినోత్సవాల్లో ప్రదర్శించే శకటాలకు సంబంధించి 30 సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ శకటానికి కేంద్ర ప్రభుత్వ పురస్కారం లభించింది. ఏటికొప్పాక బొమ్మల శకటానికి కేంద్ర ప్రభుత్వం జ్యూరీ తతీయ బహుమతి ప్రకటించింది. ఏటికొప్పా శకటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్‌లు సైతం ప్రశంసించారు. రిపబ్లిక్ డే సందర్భంగా ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంలు ఇద్దరూ తమ సామాజిక మాధ్యమాల వేదికగా ఈ శకటాన్ని ప్రశంసలతో ముంచెత్తారు.

## కుంభమేళాలో తొక్కిసలాట బాధాకరం

-మొదటిపేజీ తరువాయి

తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తొక్కిసలాటలో చనిపోయిన మృతుల కుటుంబాలకు జనసేనాని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## జగన్ జల్సాలకు రూ. 19,871 కోట్ల ప్రజా ధనం వృథా చేశారు: మంత్రి గొట్టిపాటి రవి

వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏపీలో ఆర్థిక విధ్వంసం జరిగిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. జగన్ రెడ్డి కుటుంబం రూ. 8 లక్షల కోట్లు దోచుకుందని అన్నారు. జగన్ జల్సాలు, దుబారాలకు రూ, 19,871 కోట్ల ప్రజా ధనం వృథా చేశారని దుయ్యబట్టారు. జగన్ తిన్న ఎగ్ పఫ్ ల ఖర్చే అక్షరాలా రూ. 3 కోట్లు అని చెప్పారు. ప్రచార పిచ్చితో ఒక పత్రికకు రూ. 1,600 కోట్లు కట్టబెట్టారని విమర్శించారు. ధాన్యం బకాయిలు, ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్లకు వైసీపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 22 వేల కోట్ల బకాయిలను తమ కూటమి ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్రానికి అప్పులు కూడా పుట్టని పరిస్థితి నెలకొందని చెప్పారు. జగన్ ప్రభుత్వం చేసిన అప్పులకు తమ ప్రభుత్వం ఏడాదికి రూ. 71 వేల కోట్ల అసలు, వడ్డీ చెల్లించాల్సి వస్తోందని తెలిపారు.

## చంద్రబాబుపై వేసిన ఛార్జ్ షీట్ ను కోర్టు కొట్టివేస్తే... 'సాక్షి'లో తప్పుడు వార్తలు రాశారు: జీవీ రెడ్డి

**ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబును అక్రమంగా ఇరికించాలనుకున్నారన్న జీవీ రెడ్డి**

**సాక్షిపై సీఐడీ అధికారులు పరువు నష్టం కేసు వేయాలని సూచన**

**అధికారులను దిగజార్చేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపాటు**

ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబును అక్రమంగా ఇరికించేందుకు అప్పటి ముఖ్యమంత్రి జగన్ తప్పుడు కేసు పెట్టించారని ప్రస్తుత ఫైబర్ నెట్ ఛైర్మన్ జీవీ రెడ్డి మండిపడ్డారు. గతంలో ఫైబర్ నెట్ ఛైర్మన్ గౌతమ్ రెడ్డి ఫిర్యాదు చేస్తే... తెరాసాఫ్ట్ ఎండీ వేమూరి హరిప్రసాద్ ఫిర్యాదు చేసిననట్టు ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారని మండిపడ్డారు. తెరాసాఫ్ట్ ఎండీపై తప్పుడు కేసులు పెట్టి వేధించారని... కులాల ప్రాతిపదికన చంద్రబాబును ఇరికించేందుకు యత్నించారని అన్నారు. ఫిర్యాదులో చంద్రబాబు పేరు లేకపోయినా కక్షపూరితంగా వ్యవహరించారని విమర్శించారు. ఫైబర్ నెట్ కేసులో విచారణ ప్రారంభమైన తర్వాత చంద్రబాబును ఇరికించాలని ఆయన పేరు పెట్టారని జీవీ రెడ్డి తెలిపారు. చంద్రబాబుపై పెట్టిన కేసులో సీఐడీ అధికారులు వేసిన ఛార్జ్ షీట్ ను కోర్టు తిరస్కరించిందని చెప్పారు. కానీ, జగన్ పత్రిక సాక్షిలో తప్పుడు వార్తలు రాశారని మండిపడ్డారు. అధికారులతో తప్పుడు వాంగ్మూలం ఇప్పించారని రాశారని అన్నారు. వైసీపీ హయాంలో పని చేసిన అధికారులందరికీ కూటమి ప్రభుత్వం పోస్టింగులు ఇచ్చిందని తెలిపారు. పోస్టింగులు ఇచ్చినంత మాత్రాన ప్రభుత్వానికి అనుకూలంగా అధికారులు పని చేస్తారా? అని ప్రశ్నించారు. అలా అయితే వైసీపీ ప్రభుత్వం అధికారులకు పోస్టింగులు ఇచ్చి... వారితో అనుకూలంగా పని చేయించుకుందని అనుకోవాలా? అని అడిగారు. అధికారులను దిగజార్చేలా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. తప్పుడు కథనాలను రాసిన సాక్షి పత్రికపై పరువునష్టం కేసు వేసే అంశాన్ని సీఐడీ అధికారులు పరిశీలించాలని అన్నారు. ఫైబర్ నెట్ లో రామ్ గోపాల్ వర్మ చిత్రం 'వ్యూహం' ప్రదర్శనకు సంబంధించిన అక్రమాలపై వర్మకు నోటీసులు ఇచ్చామని... వర్మ నోటీసులు తీసుకున్నారని... అయితే, ఈ కేసులో చెల్లించాల్సిన డబ్బు తన వద్ద లేదని వర్మ చెబుతున్నారని వెల్లడించారు.

## హైకోర్టు తీర్పుపై స్పందించిన జ్యోతి సురేఖ



**విజయవాడ :** తనకు మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ హైకోర్టు ఆదేశించడం ఆనందం కలిగించిందని ఆర్చర్ జ్యోతి సురేఖ తెలిపారు. బుధవారం విజయవాడలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఆర్చర్ జ్యోతి సురేఖ మాట్లాడుతూ.. తాను అనేక టోర్నమెంట్లలో చాలా మెడల్స్ సాధించానని తెలిపారు. ప్రముఖ పోటీల్లో సైతం గోల్డ్ మెడల్స్ సాధించానని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రోత్సహాలు ఉన్నా.. అవార్డుల విషయంలో మాత్రం తన ప్రతిభను గుర్తించ లేదనే ఓ ఆవేదన అయితే తనకు ఉందన్నారు. తనకు అవార్డు కేటాయించడంలో కమిటీ సభ్యులంతా ఏకాభిప్రాయానికి రాలేదా? లేక ఇతర మరేమైన కారణాలు ఉన్నాయా? అనేది తనకు తెలియదని చెప్పారు. తాము అన్ని వివరాలతో ఖేల్ రత్న అవార్డు కోసం కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు సైతం చేసుకున్నామని వివరించారు. ఇటీవల క్రీడల అవార్డుల ప్రకటనలో తన పేరు లేక పోవడం తనకు తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టును ఆశ్రయించి.. అన్ని వివరాలు సమర్పించామని పేర్కొన్నారు. దాంతో తనకు ఖేల్ రత్న అవార్డును ఇవ్వాలని కేంద్రాన్ని హైకోర్టు ఆదేశించిందని గుర్తు చేశారు. హైకోర్టు తీర్పుపై కేంద్రం సానుకూలంగా స్పందించి.. తనకు అవార్డు అందజేస్తుందని భావిస్తున్నట్లు జ్యోతి సురేఖ ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో జరగనున్న టోర్నమెంట్లకు అన్ని విధాలా తాను సిద్ధమవుతున్నానని స్పష్టం చేశారు. తప్పకుండా మరోసారి పతకాలు సాధించి.. భారతదేశం, ఆంధ్రప్రదేశ్ ఖ్యాతిని మరింత పెంచేలా కృషి చేస్తానని ఆర్చర్ జ్యోతి సురేఖ తెలిపారు. భారత ప్రభుత్వం ఇటీవల క్రీడా అవార్డులను ప్రకటించింది. అయితే వాటిలో జ్యోతి సురేఖ పేరు లేదు. దీంతో ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఆర్చరీలో ఆమెకు గతంలో వచ్చిన అవార్డులు, రివార్డులను న్యాయ స్థానం పరిశీలించింది. దీంతో మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఆమె అన్ని విధాలా అర్హురాలని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. ఇక అవార్డుల విషయంలో జ్యోతి సురేఖకు అన్యాయం జరిగిందంటూ న్యాయ సంస్థ ఉన్నమ్ లా ఫర్మ్ ఏపీ.. హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను మంగళవారం హైకోర్టు విచారించింది. ఈ సందర్భంగా ఈ అంశంపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. జ్యోతి సురేఖ సాధించిన విజయాలను పరిగణలోకి తీసుకోవాలని.. ఆమెకు మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న పురస్కారాన్ని అందజేయాలని కేంద్రాన్ని ఆదేశించిన విషయం విధితమే.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

## ప్రకాశం

# జగన్ రెడ్డి జల్సాలు, అవినీతితో



# రాష్ట్రం అధోగతి

**గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం**
**అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి కుటుంబం రూ.8 లక్షల కోట్లు దోచుకుంది**
**జగన్ దుబారా, జల్సాలకు ప్రభుత్వ ధనం రూ.19,871 కోట్లు వృథా చేశాడు**
**ప్రచార పిచ్చితో సాక్షి పత్రికకు రూ.1,600 కోట్ల ప్రజాధనాన్ని కట్టబెట్టాడు**
**జగన్ రెడ్డి బొక్కేసిన ఎగ్ పఫ్‌ల ఖర్చే అక్షరాలా రూ.3 కోట్లు**
**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 29)**
వైసీపీ అధినేత జగన్ రెడ్డి జల్సాలు, అవినీతితో రాష్ట్రం అధోగతి పాలయ్యిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో బుధవారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తమకు న్యాయం చేయాలంటూ.. రాష్ట్రం నలుమూలల నుంచి జగన్ బాధితులు ఎన్టీఆర్ భవన్ కు బారులు తీరుతున్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ భూ దందాలు, ఆర్థిక నేరాల నుంచి తమకు న్యాయం చేయాలంటూ బాధితులు కన్నీటి పర్యంతమవుతున్నారని మంత్రి గొట్టిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలకులు ఉద్దేశపూర్వకంగా చేసిన అక్రమాలకు ప్రజలు బలయ్యారని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ కమీషన్ల పాలన, ఆర్థిక నేరాలతో రాష్ట్రం దివాళా దీసే పరిస్థితులు నెలకొన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి కుటుంబం రూ.8 లక్షల కోట్లు దోచుకుందని ఆరోపించారు. జగన్ దుబారా, జల్సాలకు ప్రభుత్వ ధనం రూ.19,871 కోట్లు వృథా చేశారన్నారు. ప్రచార పిచ్చితో సాక్షి పత్రికకు రూ. 1,600 కోట్ల ప్రజాధనాన్ని కట్టబెట్టారని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. జగన్ రెడ్డి బొక్కేసిన ఎగ్ పఫ్‌ల ఖర్చే అక్షరాలా రూ. 3 కోట్లని వ్యాఖ్యానించారు.

**అభివృద్ధికి తెచ్చిన అప్పుల్లోనూ జగన్ చేతివాటం**

రాష్ట్ర అభివృద్ధి పేరుతో చేసిన అప్పుల్లోనూ కమీషన్లతో చేతి వాటం చూపారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. రూ. పది లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్రాన్ని జగన్ రెడ్డి సర్వనాశనం చేశారంటూ ఆయన ఆగ్రహం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 29)**
గడిచిన ఐదేళ్ళలో ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లింపు భారం లక్షా 40 వేల కోట్లు చెల్లింపు భారం పడిందన్నారు. గడిచిన 7 నెలల్లో ఆరోగ్య శ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రియంబర్స్‌మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిలు రూ. 22 వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించడం జరిగిందన్నారు. అప్పు కుడా పుట్టని స్థితి ఏర్పడిందన్నారు. ఏడాదికి రూ.1.40 లక్షల కోట్లు అసలు, వడ్డీ కలిపి చెల్లించాల్సి రావడం చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండలా మారిందన్నారు. ఈ స్థాయిలో ఏ ప్రభుత్వంలో బకాయిలు పెట్టలేదన్నారు. తెచ్చిన అప్పులు ప్రభుత్వం ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటి పై కాకుండా విలసాలు, జల్సాలకు ఖర్చు చేసి తినేశారని మండిపడ్డారు. 5 సంవత్సరాలలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని జగన్ రెడ్డి రూ.8 లక్షల కోట్లు ప్రజా ధనాన్ని కొల్లగొట్టారన్నారు. భూకేటాయింపులు, గనుల తవ్వకాలు, సోలార్ లకు అనుమతులు, ఇలా ప్రతి దాంట్లో ఆశ్రిత



## ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించిన జగన్

**ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

పక్షపాతనికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించారని దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్ గుండెకాయి లాంటి సచివాలయాన్ని కుడా తాకట్టు పెట్టాడన్నారు. టీడీఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్ల కొనగోళ్లు, రేషన్ బియ్యంలో చేతివటం చూపారని ఆ ప్రకటనలో మండిపడ్డారు.

## అనతి కాలంలో ప్రజా మన్ననలు దినదినాభివృద్ధి చెందాలి

**షణ్ముఖ వెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణలో తహశీల్దార్ కిరణ్**



**(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 29)**
అనతి కాలంలోనే ప్రజా మన్ననలు అందుకున్న షణ్ముఖ వెలుగు దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని కంభం మండల తహశీల్దార్ కిరణ్ అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్ షణ్ముఖ వెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కిరణ్ మాట్లాడుతూ షణ్ముఖ వెలుగు దినపత్రిక దినదినం మరింత అభివృద్ధి చెందాలని, నిజాన్ని నిర్భయంగా వార్తలు రాస్తూ ప్రజల మన్ననలు పొందాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖ వెలుగు దినపత్రిక కంభం మండల ప్రతినిధి షేక్ ఖాజావలి, స్థానిక మీడియా ప్రతినిధులు ఎన్‌టీవి ప్రతినిధి సుభాని, ప్రైమ్ నైన్ ప్రతినిధి హకీమ్, సూర్య ప్రతినిధి సుభాని, ఉదయ్ న్యూస్ ప్రతినిధి ప్రసాద్ (బుజ్జి), తదితరులు పాల్గొన్నారు.

4

# ప్రతి బిడ్డ భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా**




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 29)**
ప్రతి బిడ్డ భవిష్యత్తుకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని జిల్లా కలెక్టరు ఎ తమీమ్ అన్సారియా అన్నారు. బాలల హక్కుల చట్టాలపై బుధవారం కనిగిరిలోని ఉర్దూ భవన్‌లో ఎంపీడీవోలు, ఎంఈవోలు, సీడీపీవోలు. అంగన్వాడి సూపర్వైజర్ లకు నిర్వహించిన డివిజన్ స్థాయి అవగాహన కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో బాలల సమగ్ర ఎదుగుదలకు, ముఖ్యంగా బాల్య వివాహాలను నివారించి సాధికారత దిశగా బాలికలు ఎదిగేలా "బంగారు బాల్యం" కార్యక్రమానికి రూపకల్పన చేశామన్నారు. బాల్య వివాహాలు, పోషకాహార లోపం స్థాయి నుంచి బాలల బంగారు భవిష్యత్తుకు ప్రథమ స్థానంలో ప్రకాశం జిల్లా ఉండేలా మార్పు తీసుకురావాల్సిన ఆవశ్యకతను ఆమె వివరించారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ దిశగా అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను కలెక్టరు ప్రస్తావించారు. బాలికల ఆరోగ్యం. సంతోషం. సురక్షిత, సాధికారత లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం సంబంధిత శాఖల అధికారులతో గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో బంగారు బాల్యం కమిటీలను నియమించామన్నారు. విద్యార్థినుల డ్రాపవుట్స్ నివారించడంతోపాటు బంగారు బాల్యం కార్యక్రమం పై వారికి అవగాహన కల్పించేలా జిల్లాలోని ప్రతి పాఠశాలలో ఒక టీచర్‌ను నోడల్ ఆఫీసర్‌గా నియమించేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. బడి మానేసిన వారిని తిరిగి చేర్పించడం. వారికి అవసరమైన నైపుణ్యాభివృద్ధి కల్పించడం కూడా ఈ కార్యక్రమంలో భాగమన్నారు. వివిధ కారణాల వలన బాల్య వివాహాలు జరిగే బాలికలను ముందుగానే గుర్తించి, వారి అవసరాలను తెలుసుకుని కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇస్తామని చెప్పారు. అర్హతను బట్టి ఆయా కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యేలా ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. ప్రతి మహిళా పోలీసు తన పరిధిలోని సచివాలయంలో (తరువాయి 4లో...)

# కంభం చెరువు అభివృద్ధి, విమానాశ్రయం

## సంగీత - నృత్య కళాశాల ఏర్పాటు పై ముఖ్యమంత్రిని కలసిన ఎంపీ మాగుంట

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 29)**
పార్లమెంటు సభ్యులతో జరిగిన పార్లమెంటరీ కమిటీ సమావేశంలో భాగంగా ఉండవల్లిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కలసి ఒంగోలు దగ్గర విమానాశ్రయం, ఒంగోలులో మ్యూజిక్ - డాన్స్ కాలేజీ ,గిద్దలూరు నియోజకవర్గంలోని కంభం చెరువు అభివృద్ధితోపాటు చెరువులోని 8 కొండలకు అష్టదిగ్గజాల పేర్లు పట్టడం గురించి లిఖిత పూర్వకంగా కోరారు. ఒంగోలు దగ్గర విమానాశ్రయం ఏర్పాటుకు ప్రకటన చేసినందుకు ముఖ్యమంత్రికి, కేంద్ర విమానయాన శాఖ మంత్రికి ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కృత్తతలు తెలిపారు. విమానాశ్రయం ఏర్పాటుపై కేంద్ర నిపుణుల బృందం రాష్ట్ర నాయకులు, అధికారులలో కలసి 22-01-2025 తేదీన ఒంగోలు సమీపంలోని అల్లూరు- ఆలూరు మధ్యన వున్న 657 ఎకరాల స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, ఇందులో ప్రభుత స్థలం పోను మిగతా స్థలానికి కేవలం రూ. 115 కోట్లు సరిపోతాయని, కావున కేంద్ర పౌర విమానయాన మంత్రిని అధికారులతో సంప్రదించి విమానాశ్రయాన్ని మంజూరు చేయించాలని కోరారు. ఒంగోలు పట్టణం సాంస్కృతిక, ఆధాత్మిక వారసత్వానికి ప్రతీకయని, భారతీయ సంగీత త్రయంలో, ఇద్దరు ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కళాకారులు , త్యాగరాజస్వామి , శ్యామ శాస్త్రి ప్రకాశం జిల్లాకు చెందినవారని, జిల్లాలోని ఔత్సాహిక విద్యార్థులు, కళాకారులకు నాణ్యమైన శిక్షణ ఇచ్చుటకు సంగీతం, నృత్యం విద్యల కళాశాలను ఒంగోలులో ఏర్పాటు చేయాలని, శ్రీకృష్ణదేవరాయల వారి శకంలో గుండ్లకమ్మ -జంపలేరు నదుల గుండా కంభం, బేస్తవారిపేట మండలాలలోని 19 గ్రామాలలోని 6,944 ఎకరాల ఆయకట్టుతో నిర్మించబడ్డ 'ప్రపంచ వారసత్వ' కంభం చెరువు అభివృద్ధికి రూ.9.585 కోట్లు మంజూరు చేసి, చెరువులో వున్న 8 చిన్న కొండలకు అష్టదిగ్గజాలు : అల్లసాని పెద్దన, నంది తిమ్మన, మాదయగారి మల్లన్న, దూర్జటి, పింగళి సూరన, రామరాజభూషణుడు, తెనాలి రామకృష్ణ పేర్లు పెట్టవలసినదిగా లిఖిత పూర్వకంగా కోరారు. దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.





# ప్రతి బిడ్డ భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలి







ఉన్న బాలికల వివరాలతో ప్రత్యేక రిజిస్టరు నిర్వహించాలని కలెక్టరు ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలల బంగారు భవిష్యత్తు కోసం అధికార యంత్రాంగాన్ని సమన్వయంతో, సమర్ధంగా నడిపే కలెక్టరు ప్రకాశం జిల్లాకు రావడంపై హర్షం వ్యక్తం చేసారు. గర్భం దాల్చిన దగ్గర నుంచి ప్రసవం వరకు తల్లీబిడ్డ ఆరోగ్యం, ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చూడడం, నవజాత శిశువులకు అవసరమైన టీకాలు, తల్లీబిడ్డకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పోషకాహారం, ఆరేళ్ళలోపు పిల్లలకు అధార్ కార్డుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాలు తదితర అంశాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించేలా జిల్లా కలెక్టరు చర్యలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యంతో పాటు నియోజకవర్గంలో బాల్యవివాహాలు జరుగకుండా ప్రజాప్రతినిధిగా తన వంతు సహకారం అందిస్తానని, అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన చెప్పారు. బాల్యవివాహాలు జరుగుతున్నప్పుడు అడ్డుకోవడం కంటే ఆ ఏర్పాట్లను ముందుగానే నిలువరించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని అన్నారు. ఈ దిశగా దృష్టి సారించి పనిచేయాలని అధికారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, డీఎల్డీవో శ్రీనివాసరెడ్డి, డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీడీవో హనుమంత రావు, ఇన్చార్జ్ తహసీల్దార్ రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్రంలోనే మొదటి సారిగా కనిగిరి లో ఏర్పాటు చేసిన గొర్రెలు, మేకల మండి (సంత) ని ఎమ్మెల్యేతో కలిసి కలెక్టరు పరిశీలించారు.




### మోపాడు రిజర్వాయర్ సందర్శన..

కనిగిరి అనంతరం పామూరు మండలలో కలెక్టరు పర్యటించారు. మోపాడు రిజర్వాయర్ ను ఎమ్మెల్యేతో కలిసి ఆమె పరిశీలించారు. రిజర్వాయర్ కెనాల్ వాల్స్ నిర్మాణ పనుల వివరాలను, పురోగతిని ఇరిగేషన్ డీఈఈ విజయభాస్కరరెడ్డి వారికి వివరించారు. ఈ రిజర్వాయర్ కింద ప్రకాశం జిల్లాలో 8 వేల ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 4,500 ఎకరాల ఆయకట్టు ఉన్నట్లు చెప్పారు. 2021 లో సీపేజ్ వలన రిజర్వాయర్ కట్ట బలహీనమైతే మరమ్మతులు చేసామన్నారు. ఈ సందర్భంగా వారి వెంట ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కొండయ్య, డబ్ల్యూయుఏ అధ్యక్షుడు నరసింహయాదవ్ ఉన్నారు. దీనికి ముందుగా పామూరు తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టరు సందర్శించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను పరిష్కరిస్తున్న తీరుపై ఆరాతీశారు.



# జగన్ రెడ్డి జల్సాలు, అవినీతితో రాష్ట్రం అధోగతి

వ్యక్తంచేశారు. ఆరోగ్య శ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజ్ రియంబర్స్‌మెంట్‌కు జగన్ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 22 వేల కోట్ల బకాయిలను సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం దుర్మార్గపుపాలన కారణంగా రాష్ట్రానికి అప్పులు కూడా పుట్టని దుస్థితి దాపురించిందన్నారు. జగన్ రెడ్డి చేసిన అప్పులకు కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ. 71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లించాల్సి వస్తోందని మంత్రి వివరించారు. వ్యవసాయ రంగానికి కీలకమైన ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలోనూ జగన్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో రైతులకు తీరని నష్టం చేసిందని తెలిపారు. గత ఐదేళ్లలో ఇరిగేషన్ శాఖకు చెందిన కాంట్రాక్టర్లకు రూ.19,000 కోట్లు మేర వైసీపీ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని.., ఈ బకాయిల ప్రభావం ప్రస్తుత ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాలపై ప్రభావం చూపుతున్నాయని మంత్రి అసహనం వ్యక్తం చేశారు.

**చిన్నారుల చిక్కీలను బొక్కేశారు..** చిన్నారులకు అందించే చిక్కీలు, కోడిగుడ్ల నిధుల్లోనూ జగన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వం గోల్ మాల్ చేసిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. చిక్కీలు, కోడిగుడ్ల కొనుగోళ్లలో దాదాపు రూ.256 కోట్ల నిధులు పక్కదారి పట్టాయని ఆయన ఆరోపించారు. జే బ్రాండ్ పేరుతో లిక్కర్, 22ఏ భూ దందా, టీడీఆర్ బాండ్లు, విద్యుత్ ఒప్పందాల కుంభకోణం, ఇసుక దోపిడీతో సామాన్యులు రాష్ట్రంలో జీవించలేని పరిస్థితులు తీసుకువచ్చారని మంత్రి పేర్కొన్నారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో వస్తున్న ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా, బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.



# డీజీపీని కలిసిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 29)

ఆంధ్రప్రదేశ్ పోలీస్ విభాగాధిపతి ద్వారకా తిరుమలరావు బుధవారం పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించారు. విషయం



తెలుసుకున్న మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పల్నాడు ప్రాంత ఎమ్మెల్యేలు యరపతినేని శ్రీనివాసరావు, భాష్యం ప్రవీణ్‌లతో కలిసి డీజీపీ ద్వారకా తిరుమలరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిజిపి ద్వారకా తిరుమలరావు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు. అనంతరం పల్నాడు ప్రాంత నియోజకవర్గ పరిస్థితుల గురించి ఎమ్మెల్యేలతో డిజిపి ద్వారకా తిరుమలరావు, ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి, ఎస్పీ కంచికచర్ల శ్రీనివాసరావులతో చర్చించారు.

# ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలి

## ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 29)

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఒంగోలు రవాణాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద మహిళలతో ఏర్పాటు చేసిన ద్విచక్ర వాహన అవగాహన ర్యాలీని ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ మన చేతుల్లోనే ఉందన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనల మేరకు వాహనాలు నడిపితే ఎలాంటి ప్రమాదాలు జరగవన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో ఖచ్చితంగా హెల్మెట్ దరించుకోవాలని మేయర్ కోరారు. ఉప రవాణ కమిషనర్ ఆర్ సుశీల మాట్లాడుతూ 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల గురించి ప్రజలకు అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ రవికుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కిరణ్ ప్రభాకర్, రామచంద్రరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్ట ర్లు ధర్మేంద్ర, భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.







# మణికేశ్వరంలో పశు వైద్య శిబిరం



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 29)

మండలంలోని మణికేశ్వరం గ్రామంలో బుధవారం పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని మండల పశువైద్యాధికారి అశోక్‌తో కలిసి ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా ప్రారంభించారు. ఈ శిబిరంలో పశువులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. మూగజీవాలకు వైద్య పరీక్షలతోపాటు శస్త్రచికిత్సలు, అవసరమైన మందులు ఉచితంగా అందించారు. గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించారు. పశువులు, చిన్న దూడలు,గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందు ఉచితంగా అందజేశారు. పశు ఆరోగ్య సంరక్షణలో భాగంగా టీకాలు వేశారు. పాల ఉత్పత్తి పెంచడం,గొర్రెలు, మేకలు,కోళ్ల తదితర వాటికి మాశూచి నివారణ మందులు కూడా అందిస్తున్నట్లు పశు వైద్యులు తెలిపారు. పశుసంపద, పాడి పెంపకంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నేతలు బడావలి, మేకల ఆదినారాయణ, మౌలాలి, సిద్ధయ్య, బలరామిరెడ్డి, అబ్దుల్లా, ఆంజనేయులు, వట్టెం కృష్ణ, పంచాయతీ కార్యదర్శి మస్తాన్ వలి, వెటర్నరీ, వెల్ఫేర్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపురం ఉత్తమ్ కుమార్‌ను సన్మానించిన వైసిపి నాయకులు, దళిత సంఘాలు

## భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 29)

వైసిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన మార్కాపురం పట్టణానికి చెందిన11వ బ్లాక్ ఇంచార్జ్,యువ నాయకుడు మల్లాపురం ఉత్తంకుమార్‌ను బుధవారం ఆయన నివాసం నందు వైసిపీ నాయకులు,దళిత సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలసి దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచికి మారుపేరుగా నిలిచిన మల్లాపురం ఉత్తంకుమార్ భవిష్యత్తులో ఇంకా మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమంలో వైసిపి నాయకులు మురారి వెంకటేశ్వర్లు, రోజ్ లిడియా, భుదాల సతీష్, దళిత సంఘ నాయకులు జనుమాల నాగయ్య, మాలపోలు శాంతకుమార్, రెడ్డెపోగు తిమోతి, జంజు చిన్నబాబు, జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్‌కు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 29)

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మార్కాపురం శాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని వడ్డే బజార్‌లో నివసిస్తూ ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్న లింగాల నాగరాజు కిడ్నీ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ గుంటూరు వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. అతని వైద్య ఖర్చుల నిమిత్తం మానవతా ఫౌండర్ ఎన్ రామచంద్రారెడ్డి, జిల్లా మానవతా శాఖ, కనిగిరి మానవతా శాఖ, మార్కాపురం మానవతా శాఖల సహకారంతో రూ.46,500లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా చొరవ చూపిన మానవతా జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాసరావుకి మానవతా మార్కాపురం శాఖ తరపున కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు. జిల్లా కన్వీనర్ గుంటక వనజాక్షి, అధ్యక్షులు ఎలిసెట్టి చలమయ్య, సెక్రటరీ గుంటక చెన్నారెడ్డి, డైరెక్టర్, బోర్డ్ మెంబెర్స్ పీవీ కృష్ణారావు, ఆర్ కే జె నరసింహం, కె చెన్నకృష్ణ, పి శైలజలు అతనికి డబ్బులు అందజేసి మానవతతో పరామర్శించి అతనికి సహాయం అందజేశారు.

# 3న నెల్లూరులో సిపిఎం బహిరంగ సభ

## ప్రతి ఒక్కరూ తరలి రావాలి

### సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 29)

సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలు ఫిబ్రవరిలో నెల్లూరులో జరుగుతున్న నేపథ్యంలో మహాసభల ముగింపు సందర్భంగా ఫిబ్రవరి 3న నెల్లూరులో మధ్యాహ్నం 3 గంటలకు ఆత్మకూరు బస్టాండ్ నుండి మహా ర్యాలీ, అనంతరం వి ఆర్‌సి హై స్కూల్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ జరుగుతుందని, ఈ ర్యాలీ, సభలకు ఉలవపాడు మండలం నుంచి అధిక సంఖ్యలో కార్మికులు, పేదలు తరలిరావాలని సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ కోరారు. బుధవారం రోజున బహిరంగ సభ గోడపత్రికలను కరేడు రామకృష్ణాపురం ఎస్టీ కాలనీలో, పి టి పి ఫ్యాక్టరీ వద్ద విడుదల చేశారు.కరేడు రామకృష్ణాపురం గిరిజన కాలనీలో విస్తృతంగా మహాసభల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పాల్గొన్న సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జివిబి కుమార్ మాట్లాడుతూ ఉలవపాడు మండలంలో పిటిపి కార్మికులకు ప్రతి రెండేళ్లకు ఒకసారి మెరుగైన వేతన ఒప్పందం చేయటంలో సిపిఎం, సిఐటియు కృషి చేసిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కృషి ద్వారానే కార్మికులు మెరుగైన వేతనాలు పొందుతున్నారని గుర్తు చేశారు. పండ్ల తోటలలో పనిచేస్తున్న గిరిజనులకు సిపిఎం కృషి ద్వారానే కాయ కోత కూలీలకు ప్రతి ఏటా కూలీలు పెరుగుతున్నాయని తెలిపారు.నెల్లూరు రాష్ట్ర మహాసభల బహిరంగ సభకు ఈ ప్రాంతం నుండి కార్మికులను, గిరిజనులను సమీకరిస్తున్నామని తెలిపారు. ఈ గోడ పత్రిక విడుదల, ప్రచారం కార్యక్రమంలో సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ సభ్యులు కత్తి సుజాత, గంజి శ్రీనివాసులు, కరేడు రామకృష్ణాపురం శాఖా కార్యదర్శి చేవూరి లోకేష్, సిపిఎం ఉలవపాడు మండల నాయకులు పొన్నం రామలక్ష్మమ్మ, కత్తి అనిల్, జ్ఞానయ్య,వీసం సుభాషిని, కరేడు ర్యాంపులోని పి టి పి యూనియన్ ఆఫీస్ బేరర్లు సవరం శ్రీనివాసులు, ఉమ్మడి ప్రోలు వెంకటసుబ్బయ్య, ఆర్ సుబ్బరామయ్య, చిలకా శ్రీనివాసులు, పి మస్తాన్ బి, పిగిలి భారతి, కళ్లగుంట వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.



# త్వరలోనే అక్రిడిటేషన్ల జీవో

## మంత్రి కొలుసు పార్థసారథి హామీ

### మంత్రితో ఏపీయుడబ్ల్యూజే భేటీ



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జనవరి 29)

అక్రిడిటేషన్ల జీవోపై కసరత్తు పూర్తయ్యిందని, త్వరలోనే జీవో విడుదల చేసి సకాలంలోనే అక్రిడిటేషన్లు మంజూరు చేస్తామని సమాచార పౌర సంబంధాలు, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హామీ ఇచ్చారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో తనను కలిసిన ఎ.పి.యు.డబ్ల్యు.జే. ప్రతినిధి బృందానికి మంత్రి ఆమేరకు హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన బృందంలో ఏ.పీ.యు.డబ్ల్యా.జే. రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి .సుబ్బారావు , ఐజేయూ జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ , యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.జయరాజ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్లు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.వి. సురేష్ కుమార్ రెడ్డి ఉన్నారు. అక్రిడిటేషన్ల సంఖ్యను కుదించడం కోసం గత ప్రభుత్వం విధించిన అడ్డగోలు నిబంధనలను తొలగించి, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు దక్కేటట్లు చూడాలని యూనియన్ నాయకులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. జిల్లాల్లో అక్రిడిటేషన్ కమిటీలకు గతంలో ఉన్న విచక్షణాధికారాలను పునరుద్ధరించాలని, అక్రిడిటేషన్ల జీవో విడుదలలో జాప్యం లేకుండా చూడాలని , ఏపీయుడబ్ల్యూజే ప్రతినిధి బృందం కోరింది. మంత్రి కొలుసు పార్థసారథి యూనియన్ నాయకుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించారు. జీవో పై కసరత్తు పూర్తయ్యిందని, త్వరలోనే జీవో విడుదల అవుతుందని, అర్హులందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేస్తామని మంత్రి పార్థసారథి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కార్యాలయ ప్రత్యేకాధికారి ప్రొఫెసర్ జి.అనితతో కూడా యూనియన్ నాయకులు భేటీ అయ్యారు.



# చాగంటి కోటేశ్వరరావు పై తిరుమలలో అవమానం అంటూ సోషల్ మీడియాలో ప్రచారం

### పోలీసులకు ఫిర్యాదు చేసిన టీటీడీ

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 29)

తిరుపతి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో హైదరాబాద్ కేంద్రంగా ఉన్న డయల్ న్యూస్, పోస్ట్ 360, జర్నలిస్ట్ వైఎస్ఆర్ నిర్వాహకుల పై కేసు నమోదు చేసింది టిటిడి. టీటీడీ ప్రతిష్ట దెబ్బతినేలా వాస్తవాలను వక్రీకరించి దురుద్దేశంతో అవాస్తవాలను ప్రచారం చేసినందుకు పోలీసు కేసుతో పాటు న్యూఢిల్లీలో, విజయవాడలో గల పిఐబీ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోకి ఫిర్యాదు చేసింది టీటీడీ. విష ప్రచారం చేసిన సదరు సోషల్ మీడియా సంస్థల లైసెన్స్‌లను రద్దు చేయాలని యూట్యూబ్ మేటా మేనేజ్మెంట్‌కి కూడా టీడీడీ ఫిర్యాదు చేసింది. చాగంటికి ఉన్న కేబినేట్ ర్యాంక్ ప్రోటోకాల్ ప్రివిలేజ్ ప్రకారం జనవరి 14న శ్రీవారి దర్శనం ఏర్పాట్లను టీటీడీ చేసింది. శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బ తీయడమే గాక, ప్రపంచ వ్యాప్తంగా ప్రతిష్ట ఉన్న టిటిడి సంస్థను పలుచన చేస్తూ ఉద్దేశ్యపూర్వకంగా అవాస్తవాలను పదే పదే దుష్ప్రచారం చేస్తున్న వ్యక్తుల పైనా, సంస్థల పైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టిటిడి హెచ్చరించింది.

# మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 29)

మాజీ ఎమ్మెల్యే జూలకంటి నాగిరెడ్డికి ఆయన కుమారుడు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం నివాళులు అర్పించారు. వెల్దుర్తి మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే జూలకంటి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాచర్ల సమితి ప్రెసిడెంట్‌గా 8 సంవత్సరాలు పనిచేసి పల్నాడు ప్రాంత ప్రజల మనసును చోరగున్నారని అన్నారు. ఆ సమయంలోనే పల్నాడు ప్రాంతంలో ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వేయించి పల్నాడు ప్రాంత అభివృద్ధికి కృషి చేసి సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్న మహెూన్నత వ్యక్తి నాగిరెడ్డి అని కొనియాడారు. మాచర్ల గురజాల శాసనసభ్యుని గా పనిచేసిన సమయంలో ఆయా ప్రాంతాల అభివృద్ధికి కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేసే వారని అన్నారు. ఆయన ఈ లోకం వదిలి వెళ్లి 26 సంవత్సరాలు అయినప్పటికీ ఏ ప్రాంతానికి వెళ్లిన నాగిరెడ్డి కుటుంబం అంటే వారు చూపిస్తున్న ఆదరణ ప్రేమాభిమానాలు మరువలేనివి అని అన్నారు. నీటిపారుదల అభివృద్ధి ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్‌గా అన్నదాతలకు అండగా నిలిచిన సంఘటనలు నేటికీ ఆనాటి తరం ప్రజలు మరిచిపోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు నివాళులు అర్పించారు.

# రైతులు ఈ కేవైసీకి వేలిముద్రలు వేయాలి

### ఏఓ వెంకటేష్



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జనవరి 29)

మర్రిపూడి గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద మండల వ్యవసాయఅధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ ఈ రబీ సీజన్లో పంట నమోదు చేయించుకున్న రైతులంతా ఖచ్చితంగా ఈ కేవైసీకి వేలిముద్రలు వేయాలని తెలియజేశారు. అదేవిధంగా ఉద్యాన విస్తరణాధికారిణి ధనలక్ష్మి మాట్లాడుతూ క్షేత్ర పర్యటనలో భాగంగా మిరపలో రసం పీల్చే పురుగు అయిన నల్లి మరియు కొమ్మ ఎండు తెగులు, కాయ కుళ్ళు తెగులు ఎక్కువగా ఉండటం గమనించడం జరిగిందని, ఈ నల్లి వలన ఆకులు ముదురాకు పచ్చ రంగుకి మారి క్రిందకు ముడుచుకొని ఉంటాయని, చెట్టు పెరుగుదల గిడసబారుతాయి. క్రింది ముడత తో పాటు ఆకులు మరియు ఆకు కాడలు సాగడం ఈ పురుగు ఆశించిన మొక్కల ముఖ్య లక్షణం. దీని నివారణకు ప్రాపర్గైట్ (ఓమైట్) 2 మి.లీ లేదా అబామెక్టిన్ (ఆబాసిన్) 1.5 మి.లీ ఒక లీటరు నీటికి కలుపుకొని వారం వ్యవధిలో రెండు నుంచి మూడుసార్లు పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే కొమ్మ ఎండు, కాయ కుళ్ళు తెగులు ఎక్కువగా ఉన్నప్పుడు మొదట తెగులు ఉన్న కొమ్మలు అన్నిటిని తీసి కాల్చి వేసి, తరువాత టెబ్యూకొనజోల్ (నేటివో) 1మి.లీ లేదా అజోక్సిస్ట్రోబిన్ (క్యాప్రియో టాప్) 1 మి.లీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శివ, మత్స్యశాఖ సహాయకులు మణికంఠ, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## షణ్ముఖ వెలుగు దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలి

### భవననిర్మాణ కార్మికులు



(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 29)

కంభం మండల భవన నిర్మాణ కార్మికుల కమిటీ కార్యాలయంలో బుధవారం షణ్ముఖ వెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా వార్తలు రాస్తున్నారని, భవిష్యత్తులో షణ్ముఖ వెలుగు దినపత్రిక మరింత అభివృద్ధి చెందుతూ అందరి మన్నలు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని భవననిర్మాణ కార్మికుల సమస్యలు అందరికి తెలియజేస్తూ మాకు పూర్తి సహకారం అందించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవననిర్మాణ కార్మికసంఘం గౌరవ అధ్యక్షుడు సయ్యద్. కొత్తూరు(సెంట్రింగ్), ఉపాధ్యక్షులు మహబూబ్ భాషా, సగిలి ప్రభాకర్ (పెయింటింగ్)షేక్, రసూల్, షేక్. మహబూబ్ సుభాని, పాపయ్య పాల్గొన్నారు.

## భారత రాష్ట్రపతికి వినతి





(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 29)

సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని కోరుతూ బేస్తవారిపేట ప్రాజెక్టు పరిధిలోని కంభం మండలం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు భారత రాష్ట్రపతిని కోరుతూ వినతిపత్రాలపై సంతకాలు చేసి సిఐటియు జిల్లా సెంటర్‌కి పంపించడం జరిగింది. ఈ సందర్భంగా కంభం మండల సీఐటీయూ కన్వీనర్ షేక్ అన్వర్ మాట్లాడుతూ అంగన్వాడీలకు బెన్ఫిట్స్, గ్రాట్యుటీ అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ఆ తీర్పును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కంభం మండలం, అర్ధవీడు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఎం 27వ రాష్ట్ర మహాసభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 29)

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలో నెల్లూరు పట్టణంలో అత్యంత వైభవంగా జరుగుతున్న నేపథ్యంలో గోడ పత్రికను మండల నాయకులు బడుగు వెంకటేశ్వర్లు హనుమంతుడుపాడు మండల కేంద్రంలో ఆవిష్కరించారు. అనంతరం గోడలకు పత్రికలను అంటించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ అనేక పోరాటాలకు త్యాగాలకు నిస్వార్థ సేవలకు, ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధతతో నిజాయితీతో సిపిఎం ముందుండి పోరాటం చేస్తుందని గత మూడు సంవత్సరాల పోరాటాల రూపాలను కార్యచరణను సమీక్షించుకొని నూతన కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు ఈ మహాసభ అందుకు వేదిక కానుంది తెలిపారు. ఈ సందర్భంగా బహిరంగ సభ మూడవ తేదీ జరుగుతుందని, ఈ సభకు సిపిఎం పార్టీ అఖిలభారత నాయకులు బ్యూరో సభ్యులు బృందాకర్త్ కామ్రేడ్ బేబి కామ్రేడ్ బివి రాఘవులు హాజరవుతున్నారని, ఈమె బహిరంగ సభకు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వీరు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఏలియా వెలుగొండయ్య, రాములు ,వినయ్, రమణయ్య, ఎస్.కె కాసిం తదితరులు పాల్గొన్నారు.

# పెంపుడు జంతువులకు నాణ్యమైన ఫీడ్

## మెప్మా పొదుపు సంఘ మహిళలచే పెంపుడు జంతువుల ఆహార విక్రయ దుకాణం

### మెప్మా పీడీ రవికుమార్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 29)

జ్యోతి ఏజన్సిస్, పెట్ ఫీడ్ హెూల్ సేల్ సరఫరా యూనిటును మెప్మా పొదుపు సంఘ మహిళ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక సహకారంతో 10 లక్షల పెట్టుబడిగా "జ్యోతి ఏజెన్సిస్ (పెట్ యానిమల్ ఫీడ్స్)" యూనిట్‌ను ఒంగోలు నందలి పాతగుంటూరు రోడ్డు, నెహ్రూ నగర్ వద్ద ఏర్పాటు చేసుకోగా బుధవారం మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ళ రవికుమార్ ప్రారంభించారు. నెల్లూరు, ప్రకాశం, తిరుపతిలో ఉన్న షాపులకు డిస్ట్రిబ్యూటర్‌గా గ్రేయిన్ జీరో, ఫ్రీడమ్ మొదలగు బ్రాండ్‌ల ఫీడ్ సప్లై చేయడం జరుగుతుంది. రియల్ చికెన్, ఎగ్స్ అండ్ ఫ్రెష్ వెజిటేబుల్స్ ఫీడ్ ఫర్ డాగ్స్, ఓషన్ ఫిష్ సర్దినె, మాకెర్ ఫీడ్ ఫర్ క్యాట్స్ లభ్యమవుతుందన్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ద్వారా ఒంగోలు నెహ్రూ నగర్ లోని విజ్ఞాన సాయి స్వయం సహాయక సంఘం సభ్యురాలు అశ్విని విజయకుమారి ప్రోప్రయిటర్‌గా పీఎంఈజిపి పథకం ద్వారా స్టేట్ బ్యాంక్ నుండి 10 లక్షల ఋణం పొంది ఈ యూనిట్‌ను నెలకొల్పారు. ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7 రిటైల్ షాపులు పెంపుడు జంతువుల ఫీడ్ అమ్మతూ ఉన్నాయని, ఇవే కాకుండా నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు పంపిణీదారులుగా ఈ వ్యాపారాన్ని నిర్వహించనున్నట్లు ప్రొప్రోయిటర్ డ్వాక్రా మహిళా వై అశ్విని విజయకుమారి తెలిపారు. ఈ యొక్క యూనిట్ ను పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ తేళ్ళ రవి కుమార్ ప్రారంభించారు. ఈ యూనిట్ యొక్క విశిష్టత తెలుసుకొని వినూత్నమైన ఆలోచనలతో భిన్న రంగాలలో మహిళలు వ్యాపార వాణిజ్య రంగాలలో ప్రవేశించడం అభినందనీయమని యజమానిని ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రశాంసించారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు జీవనోపాధుల టెక్నికల్ అసిస్టెంట్ ఎన్ జయ కుమార్, మార్కెటింగ్ అసిస్టెంట్ దాసరి సంతోష్ కుమార్, ఒంగోలు సిటీ మిషన్ మేనేజర్ జి కల్పన, కమ్యూనిటీ ఆర్గనైజర్ కె మాధవి, రిసోర్స్ పర్సన్ జె లలిత, తదితరులు పాల్గొన్నారు.



# గుమ్మళ్ళ బ్రహ్మయ్య చౌదరికి అండగా జనసేన పార్టీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 29)

మండలంలో నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన గుమ్మళ్ళ బ్రహ్మయ్య చౌదరికి పూర్వికుల నుండి వంశపారంపర్యంగా కొంత భూమి వచ్చింది. నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులకి బ్రహ్మయ్య చౌదరి భూమి మీద ఆశపుట్టి తన పొలంలోనికి వెళ్ళనివ్వకుండా బెదిరిస్తూ కొట్టారు. ఈ క్రమంలో పోలీస్ స్టేషన్ లో కేసు కూడా నమోదు చేశారు . బుధవారం న్యాయం కోసం పొన్నలూరు మండలంలో జనసేన పార్టీ నాయకులను గుమ్మళ్ళ బ్రహ్మయ్య చౌదరి కలిశారు. గుమ్మళ్ళ బ్రహ్మయ్య చౌదరికి జనసేన పార్టీ అన్ని విధాలుగా న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటాము అంటూ జనసేన పార్టీ కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యలమందల మాల్యాద్రి, పత్తిపాటి మాధవరావు, గోగన చిన్నబాబు, కనపర్తి మదన్మోహన్, దారం పవన్ నాయుడు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మూడో రోజు తులసిబాబును విచారించిన పోలీసులు








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 29)

మాజీ ఎంపి, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజును కస్టడీలో హింసించిన కేసులో ఆరో నిందితుడిగా ఉన్న తులసిబాబును పోలీసులు మూడో రోజు విచారించారు. వైకాపా హయాంలో అప్పటి ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజును కస్టడీలో హింసించిన కేసులో ఆరో నిందితుడిగా ఉన్న తులసిబాబును పోలీసులు మూడోరోజు విచారించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ బుధవారం విచారణ కొనసాగించారు. వైద్య పరీక్షల అనంతరం ఆయన్ను కట్టుదిట్టమైన ఎస్కార్ట్‌తో పోలీసులు గుంటూరుకు తరలించారు. మూడు రోజుల పాటు తులసిబాబును సుమారు 100 ప్రశ్నలు అడిగారు. ఆయన నుంచి పలు వివరాలు రాబట్టినట్టు సమాచారం.

# ప్రజల ఇబ్బందులు తీర్చడానికే

## "మన ఊరు -మన ఎమ్మెల్యే "

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 29)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని 9వ వార్డులో "మన ఊరు -మన ఎమ్మెల్యే" కార్యక్రమంలో పాల్గొని వార్డులో ప్రజల ఇబ్బందులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డులో పర్యటిస్తున్నప్పుడు ప్రజలు వార్డ్‌లో డ్రైనేజ్ సమస్య అధికంగా ఉందని, చెరువును కొంతమంది కబ్జాదారులు కబ్జా చేసి ఇల్లు నిర్మించారని దానితో చెరువు కట్టపై నడవడానికి కూడా వీలు లేకుండా పోయిందని, ఆర్టీసీ బస్టాండ్ లోని మరుగుదొడ్ల వ్యర్ధాలు రోడ్లపైకి వస్తున్నాయని ప్రజలు ఎమ్మెల్యే వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ రోడ్లు ఒక రోడ్డుపై మళ్ళీ లేయర్ వేయడంతో సిమెంట్ రోడ్డు ఎత్తు పెరిగి మురుగు కాలువల్లో ప్రవహించకుండా ఆగిపోతుందన్నారు. ఈ సమస్యలను అధికారులతో చర్చించి త్వరలోనే పరిష్కారం చూపుతానని అన్నారు.

చెరువు కట్టను కొంతమంది కబ్జా చేసి ఇల్లు నిర్మించారని దానితో చెరువు కట్ట పై నడవడానికి వీలు లేకుండా పోయిందన్నారు. త్వరలోనే దీని పై విచారణ చేసి సమస్యకు పరిష్కారం చూపిస్తానని మాట ఇచ్చారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి మరుగుదొడ్ల నుంచి వ్యర్ధాలు రోడ్ల పైకి రాకుండా పటిష్టమైన సెప్టిక్ ట్యాంకులను ఏర్పాటు చేయిస్తానని అన్నారు. ప్రజలు ఏ సమస్య వచ్చినా తన దగ్గరకు ఎప్పుడైనా రావచ్చునని, ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి సన్నిధిలో ఫిబ్రవరి 4వ తేదీన జరగబోయే శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి రథసప్తమి వేడుకల గోడ పోస్టర్ ను పాంప్లెట్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరెవరి నాలుగో తేదీన జరగబోయే రథసప్తమి వేడుకలను రథసప్తమి కమిటీ ఆధ్వర్యంలో గతంలో కన్నా విన్నుతంగా, మిన్నగా వేడుకలను నిర్వహిస్తామని, ప్రజలందరూ సహకరించాలని కోరారు.





# నేడు కొల్లూరుపాడులో విద్యుత్ సరఫరా నిలిపివేత

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 29)

గురువారం ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు కొల్లూరుపాడు గ్రామానికి ఎల్‌సీ తీసుకుంటున్నందు వలన విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఉలవపాడు ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి శ్రీనివాసులు తెలిపారు. కొల్లూరుపాడు ప్రజలు ఈ విషయాన్నీ గమనించి కరెంటు డిపార్ట్మెంట్ వారితో సహకరించగలరని ఏఈ కోరారు.



# కంభాలపాడు, నందిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది






(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 29)

మండలంలోని కంభాలపాడు, నందిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారిణి డి సంధ్య మాట్లాడుతూ మిరప మొక్కలు ఎదుగుదల పెంచుటకు, యూరియా 10-20 గ్రాముల పొటాషియం నైట్రేట్, 5 గ్రాముల స్థూల పోషకాల మిశ్రమం (19-19-19) 5 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి వారం రోజులకు ఒక్కసారి పిచికారి చేసి మొక్కకు కావలసిన పోషకాలు అందించాలి. అలాగే సూక్ష్మ పోషకాల మిశ్రమం 2.5 గ్రాములు 1 లీటరు నీటికి కలిపి పిచికారి చేసినట్లైతే సూక్ష్మ పోషకాల లోపాలను సవరించవచ్చున్నారు. దీని ద్వారా ధృడంగా, ఆరోగ్యవంతంగా పెరిగిన మొక్కలు రసం పీల్చు పురుగులు ద్వారా వ్యాప్తి చెందే వైరస్ తెగుళ్లను తట్టుకొనే శక్తిని కలిగి వుంటాయి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జైనులాబ్దిన్, వ్యవసాయ గ్రామ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# దివ్యాంగుడు ఆత్మహత్య





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 29)

ఒంగోలు రంగారాయుడు చెరువు వద్దగల కామాక్షి అమ్మవారి గుడి వద్ద ఓ వికలాంగుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సుమారు తెల్లవారుజామున మూడు గంటల సమయంలో స్థానికులు చెబుతున్నారు. అతను నడిపే మూడు చక్రాల వాహనం పక్కనే అపి ఉండడం గమనార్హం. మృతుడి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని వన్ టౌన్ పోలీసులు చెబుతున్నారు. కేసు దర్యాప్తు చేసి వివరాలు సేకరిస్తున్నామని పేర్కొన్నారు.


# ఫిబ్రవరి 5 నుంచి ఇంటర్ ప్రాక్టీకల్స్

# మార్చి 1వ తేదీ నుంచి ఇంటర్ సాధారణ పరీక్షలు

## - పరీక్షా కేంద్రాల్లో అన్ని భద్రతా చర్యలు - జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్‌రావు


(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 29)





జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్‌రావు సూచించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని డిఆర్‌వో చాంబర్‌లో ఇంటర్ పరీక్షలపై కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు మాట్లాడుతూ జిల్లాలో ఫిబ్రవరి 5వ తేదీ నుంచి ఇంటర్ ఒకేషనల్, 10వ తేదీ నుంచి ఇంటర్ జనరల్ ప్రాక్టీకల్స్ ఫిబ్రవరి 20వ తేదీ వరకు జరుగుతాయన్నారు. మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ సాధారణ పరీక్షలు నిర్వహించేందుకు ఇంటర్‌బోర్డు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రధానంగా పరీక్షల సమయంలో పరీక్షాకేంద్రాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ప్రథమచికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిఎంఅండ్‌హెచ్‌వోకు సూచించారు. పరీక్షా పత్రాలను జిల్లా కంట్రోల్ రూం నుంచి సెంటర్లకు పటిష్ట భద్రత మధ్య తరలించాలని, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ అడిషనల్ కమిషనర్‌కు సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, విద్యుత్ సరఫరా, కుర్చీలు, ఫ్యాన్లు మొదల్కెన మౌలిక వసతులు సమకూర్చుకోవాలని, అన్ని పరీక్షా కేంద్రాలను ముందుగా పర్యవేక్షించాలని ఆర్‌ఐవోకు సూచించారు. ఆర్టీసీ అధికారులు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులకు సకాలంలో చేరుకునేలా బస్సులను నడపాలని సూచించారు. అవసరమైన చోట ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటుచేయాలన్నారు. ఇంటర్ ప్రాక్టీకల్స్, సాధారణ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చేపట్టాలని అధికారులకు సూచించారు. తొలుత ఆర్‌ఐవో శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో 141 సెంటర్లలో ఇంటర్ ప్రాక్టీకల్స్, 79 సెంటర్లలో ఇంటర్ సాధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇంటర్ ప్రాక్టీకల్స్‌కు 25782 మంది విద్యార్థులు, ఇంటర్ పరీక్షలకు 54200 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు ఆయన చెప్పారు. ఇంటర్ పరీక్షలకు సంబంధించి ఏవైనా సందేహాలుంటే విద్యార్థులు కాల్ సెంటర్ నెంబరు 0861-2320312లో సంప్రదించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. పరీక్షల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ వై.ఒ.నందన్, డిఎంఅండ్‌హెచ్‌వో సుజాత, డిఇవో బాలాజీరావు, విద్యుత్‌శాఖ ఎస్ఈ విజయన్, జిల్లా వృత్తివిద్యాశాఖాధికారి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## వేంపాడులో పశు వైద్య శిబిరం






(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 29)

మండలంలో వేంపాడు గ్రామంలో బుధవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో భాగంగా పొన్నలూరు పశు వైద్యాధికారి పి కోటేశ్వరరావు పాల్గొని గొర్రెలకు, మేకలకు, దూడలకు నిట్ట నివారణ మందులు తాగించారు. అనంతరం గేదెలకు ఆవులకు చూడి పరీక్షలు, గర్భకోస వ్యాధుల చికిత్సలు నిర్వహించారు. గొర్రెలకు బొబ్బ రాకుండా ముందుగా టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు ఎస్‌కె మోబినా, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన టీడీపీ నాయకులు





(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 29)

గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆశీస్సులతో కంభం మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో శాంతి రామ్ హాస్పిటల్ వారిచే బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఒపీలు 59 రాగా 15 మందికి కంటి శుక్లాల ఆపరేషన్ చేపించుకున్నారు. ఈ కార్యక్రమంలో కంభం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


# దళితుల పై ఆగని దాడులు అగ్రవర్ణాల చేతిలో బలైపోతున్న దళితులు

### క్షతగాత్రుల మరణ శయ్యపై దళితుల జీవితాలు

### ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు మందాది పీటర్ మాదిగ







(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 29)

ప్రభుత్వాలు మారినా ఎన్ని చట్టాలు పుట్టుకొచ్చిన దళితులపై దాడులు మాత్రం ఆగడంలేదు. అంతేగాక రాజ్యాంగం కల్పించిన హక్కులు కాలరాస్తూ అగ్రవర్ణాలు దళితులపై కత్తులు దూస్తున్నారు. వారిపై కన్నెత్తి చూడడం కూడా పాపంగా మారి వారిపై భౌతిక దాడికి దిగుతూ దళితులను క్షతగాత్రులుగా మారుస్తున్నారు. దీంతో దళితుల జీవితాలు మరణ శయ్యపై కొట్టుమిట్టాడుతున్నాయి. వివరాల్లోకి వెళితే యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పుల్లలచెరువు మండలం మానేపల్లి గ్రామానికి చెందిన కొండా అశోక్ అనే దళితుడిపై అగ్రకులస్తులు మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయాపరిచారు. యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో అశోక్ చికిత్స పొందుతున్నాడు. క్షతగాత్రుడుని బుధవారం ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు మందాది పీటర్ మాదిగ పరామర్శించారు. జరిగిన తీరును గాయపడిన బాధితున్నీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఈ సందర్భంగా మందాది పీటర్ మాదిగ మాట్లాడుతూ పుల్లలచెరువు మండలం మానేపల్లి గ్రామానికి చెందిన కొండా అశోక్ దళితుడు. అతను విజయవాడలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఐసీయూ టెక్నిషియన్‌గా పని చేస్తున్నాడు. తన బంధువులను చూసేందుకు మానేపల్లి వచ్చాడు. మంగళవారం మానేపల్లిలో హొటల్లో టిఫిన్ చేసేందుకు వెళ్లాడు. అక్కడ తన స్నేహితుడి తమ్ముడు కనిపించడంతో ఏరా తమ్ముడు బాగున్నావా అని పలకరించాడు. దీంతో ఆగ్రహానికి గురైన అగ్రకులస్తులు కొండా అశోక్‌ను కొట్టుకుంటూ, నెట్టుకుంటూ ఆ గ్రామంలోని దళితవాడకు తీసుకెళ్లారు. 15 మంది అగ్రకులస్తులు కలిసి రాళ్లతో తీవ్రంగా గాయ పరిచారు. రక్తపు మడుగులో పడి ఉన్న కొండా అశోక్ పరిస్థితి గమనించిన అక్కడి దళితులు 100 నెంబర్ కు ఫోన్ చేశారు. దీంతో పుల్లలచెరువు పోలీసులు మానేపల్లి వచ్చారు. కొండా ఆశోక్‌ను 108 సహాయంతో యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చేర్పించారు. ముక్కుకు, తలకు బలమైన గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం ఒంగోలులోని రిమ్స్ కు తరలించారు. అయితే ఇప్పటి వరకు పోలీసులు కేసు నమోదు చేయకపోవడం బాధాకరమ న్నారు. వెంటనే కొండా అశోక్ పై దాడి చేసిన అగ్రకులస్తులపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో దళితులను సమీకరించి యర్రగొం డపాలెం పట్టణంలో ధర్నా చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నాయకులు ముటుకూరి రాజ్ కుమార్, కృషయ్య, అచ్చిబాబు, మోషేతో పాటు మానేపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# అడవులను కాపాడుకుంటేనే వినుకొండకు శ్రీరామరక్ష

### వినుకొండ అటవీ రేంజ్ అధికారులు, సిబ్బందితో చీఫ్ విప్ జీవీ సమీక్ష



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 29)

అటవీ ప్రాంతాన్ని కాపాడుకుంటూ, పచ్చదనాన్ని పరిరక్షిస్తే వినుకొండకు శ్రీరామరక్ష, వర్షాభావ పరిస్థితుల నుంచి కాపాడుకోవచ్చని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. అందుకు సంబంధించి ఎన్ని మొక్కలు నాటాలి, వాటి సంరక్షణ ఎలా అనే విషయంపై ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. బీడు భూములు, రెవెన్యూ, కొండ పోరంబోకుల్లో కూడా అందుకోసం కృత్రిమ అడవులు పెంచే విషయం పరిశీలించాలని సూచించారు. వినుకొండ అటవీ రేంజ్ పరిధిలోని అధికారులు, సిబ్బందితో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సమీక్షా సమావేశం నిర్వహించారు. రేంజ్ పరిధిలోని సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు. అడవుల అభివృద్ధి, ఆ శాఖ తరఫున చేపట్టిన పనులను జీవీకి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన జీవీ అటవీ వనరులు, జీవ వైవిధ్యం విధ్వంసం కాకుండా సంరక్షించాలన్నారు. మరీ ముఖ్యంగా రావి, మర్రి, వేప, గానుగ వంటి అధిక ఆక్సిజన్ అందించే చెట్లు పెంచాలన్నారు. వెదురు మొక్కలు నాటడం ద్వారా ఏటా ఆదాయం కూడా వస్తుందన్నారు.



నగరవనాల ఏర్పాటుపై చర్చించి.. ఒకేసారి లక్ష మొక్కలు నాటే కార్యక్రమం పెట్టుకోవాలన్నారు. పచ్చదనం పెంచడంలో బాగాపనిచేస్తే ప్రోత్సాహకాలు ఇద్దామన్నారు . కొప్పుకొండ తండాకి రహదారి నిర్మాణం కోసం అనుమతి ఇప్పించాలని, టెంపుల్ ఎకో పార్క్ కింద మన్నెపల్లి స్వామి గుడిని అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. మూర్తిజాపురంలో రెవెన్యూ, అటవీశాఖలు సంయుక్త సర్వే చేయాలని సూచించారు. అటవీప్రాంతం పరిధిని 4వేల హెక్టార్ల నుంచి 1500 హెక్టార్లకు తగ్గించి పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని జంతువులు, పక్షుల కోసం నీటితొట్టెలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అందుకోసం కుంటలు, చెరువుల మరమ్మతులు కూడా చేపట్టాలని ఆదేశించారు. ఎర్రగుంట తండా, నల్లగుంట తండా ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ఈ సమవేశంలోనే 2013 నుంచి అటవీశాఖలో నియామకాల్లేవని, 60 మంది అసిస్టెంట్ బీట్ అధికారుల పోస్టులు ఉంటే ముగ్గురే ఉన్నారని, బీట్ అధికారులు 30 ఏళ్ల సర్వీస్ చేసినా ప్రమోషన్లు లేవని, ఇళ్ల స్థలాలు కావాలని జీవీకి అటవీశాఖ అధికారులు వివరించారు. వాటిపై ప్రభుత్వంతో మాట్లాడతామని జీవీ అధికారులకు హామీ ఇచ్చారు. అందరు సమష్టిగా పనిచేసి అటవీ సంరక్షణ చట్టాన్ని పకడ్బంధీగా అమలు చేయాలన్నారు.

# ఇనాం భూ సమస్యలను పరిష్కరించాలి

### మంత్రి గొట్టిపాటికి విన్నవించిన అప్పాపురం రైతులు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 29)

నూజెండ్ల మండలంలోని వి అప్పాపురం గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న ఇనాం భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆ గ్రామం రైతులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు విన్నవించారు. బుధవారం రాష్ట్ర టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదికలో రైతులు భూ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అప్పాపురం గ్రామంలో పూర్వం నుండి రైతులు ఇనాం భూములను సాగు చేసుకుంటూ తరాలుగా జీవనం సాగిస్తున్నామ ని తెలిపారు. రెవిన్యూ రికార్డుల్లో ఇనాం భూములుగా ఉండటం వలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే సమస్యను పరిష్కరించాలని మంత్రి వద్ద వాపోయారు. స్పందించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ వి అప్పాపురం గ్రామంలో ఇనాం భూ సమస్యను పరిష్కరించి రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇప్పించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. శ్రీకాళహస్తి నడికుడి నూతన రైల్వే లైన్ నిర్మాణానికి భూములు తీసుకుని 22 ఏ లిస్టులో నమోదయి ఉన్నాయనే సాక్ తో తమకు నష్టపరిహారం అందించలేదని కొత్త జడ్డావారి పాలెం నుండి పారా సుబ్బులు, గొట్టిపాటి వెంకటేశ్వర్లు, కట్టంపూడి ధనమ్మలు మంత్రికి పిర్యాదు చేశారు. మూర్తింజాపురం, మరెళ్లవారిపాలెం తదితర గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు విద్యుత్ సమితి విద్యుత్ సమస్యల పై వినతి పత్రాలను అందజేశారు. సమస్యలను ఆయా శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్య నిర్వహణ సభ్యులు ముంద్రు సుబ్బారావు, ములకలూరు డిసి చైర్మన్ నక్కబలిశ్వర్‌రెడ్డి, కంచువాటి నరేష్, అమర వెంకటేశ్వర్లు, నర్రా శ్రీను, పేరం సుధాకర్‌రెడ్డి, గుణపాటి రామిరెడ్డి, ఆవుల వెంకటేశ్వర్‌రెడ్డి, కోట వెంకటేశ్వర్‌రెడ్డి, బి రామచంద్రరావు, మందపాటి గురవయ్య, సోమేపల్లి వెంకటరత్నం, తదిరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ వేమనకు టీడీపీ నేతల ఫిర్యాదు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 29)

ఎక్స్ వేదికగా తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాళ్ళ పై అసభ్యకర వ్యాఖ్యలు, పోస్టింగ్‌లు పెడుతున్న వైసీపీ పార్టీ పేటియం కార్యకర్తల పై చర్యలు తీసుకోవాలని పొదిలి పోలీస్ స్టేషన్ నందు బుధవారం



సాయంత్రం ఎస్ఐ వి వేమనకు టిడిపి నేతలు లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మీగడ ఓబుల్‌రెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎం భాష, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, మాజీ ఎంపిటిసి సభ్యులు గాలిముట్టి నరసింహారావు, మహిళా నేతలు షేక్ మెహరున్నీసా, షహనాజ్ బేగం, వెంకట్రావు, సుబ్బయ్య, రమేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు వైకాపా ప్రభుత్వాన్ని తిరస్కరించిన జగన్ బుద్ధి మారడం లేదు



## అప్పులు, పెండింగ్ బకాయిలతో జగన్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారు

## ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 29)**

అరాచకాలు, దుర్మార్గాలు, అవినీతి, దోపిడీ పాలన సాగించిన వైకాపా ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించినా జగన్ బుద్ధి మారడం లేదని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు నిప్పులు చెరిగారు. 2014-19 మధ్య చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి, ఆదాయం, ఉద్యోగాల కల్పనలో నెంబర్ 1 నిలిపితే, జగన్ ఐదేళ్లలో పదిన్నర లక్షల కోట్లు అప్పులు, అవినీతితో అధోగతి పాల్జేశారని మండిపడ్డారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత జగన్ పెట్టి పోయిన రూ.22వేల కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లించామని, అయినా ఇంకా తమపై బురదజల్లాలని చూడడం దుర్మర్గామని చురకలు వేశారు. బుధవారం ఈ మేరకు వినుకొండలో మీడియా సమావేశం నిర్వహించిన చీఫ్‌విప్ జీవీ జగన్ చేసిన అప్పులు, పెట్టిన పెండింగ్ బకాయిల గురించి వివరించారు. సూపర్‌సిక్స్‌లో భాగంగా ప్రకటించిన ప్రతిపథకం అమలు చేస్తామన్నారు. సీఎంగా చంద్రబాబు ఉన్నారుకాబట్టి జగన్ చేసిన ఆర్థిక విధ్వంసాన్ని తట్టుకుని తిరిగి సంక్షేమం, అభివృ ద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. జగన్‌కు నిజంగా సిగ్గుశరం ఉంటే.. డిగ్రీ విద్యార్థులకు రూ. 2,832 కోట్లు, చిక్కీలు, కోడిగుడ్లకు రూ.256కోట్లు, వసతి దీవెనకు రూ. 989 కోట్లు, ఆరోగ్య శ్రీకి రూ.1800 కోట్లు, ధాన్యానికి రూ. 1600 కోట్లు, ఉద్యోగులకు రూ.20వేల కోట్లు, సాగునీటి కాంట్రాక్టర్లకు రూ. 19వేల కోట్లు, గృహనిర్మాణానికి రూ. 7,800 కోట్లు, ఉపాధి హామీకి రూ. 2, 100 కోట్లు ఎందుకు బకాయి పెట్టారని నిలదీశారు. జగన్ కేవలం తన స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించాడని, విధ్వంసకర ఆర్థిక విధానాలతో రాష్ట్రాన్ని రుణాల విష వలయంలోకి నెట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ రుషికొండ ప్యాలెస్ కోసం రూ.వందల కోట్లు ఖర్చు పెట్టారని, సొంత పత్రిక, టీవీకి యాడ్లకు, వైకాపా కార్యకర్తలు, సోషల్ మీడియా టీమ్, సాక్షి ఉద్యోగులకు రూ.వేల కోట్లు ఖర్చు పెట్టి దోచుకున్నారని, కానీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వలేక పోయారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, పౌరసేవల సిబ్బందికి నెలల తరబడి జీతాలు చెల్లించకుండా పస్తులు ఉండేలా చేశారని, వైసీపీ కార్యకర్తలు, సోషల్ మీడియా సిబ్బందికి మాత్రం జీతాలు చెల్లించారని, దీనికి ఏమని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఫలితంగానే రాష్ట్ర బడ్జెట్ మొత్తమే 3 లక్షల కోట్లు అయితే జగన్ చేసిన అప్పులకు ఏడాదికి 71వేల కోట్లు చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. తెచ్చిన లక్షల కోట్ల అప్పుల్లోనూ కేవలం కాగితాలపై ఖర్చులు చూపించి దారి మళ్లించు దోచుకున్నారని, అందుకే జగన్‌రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని, రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎంతో తాపత్రయ పడుతున్నారని తెలిపారు. దావోస్ యాత్ర చూసిన తర్వాత ప్రతిఒక్కరికీ అర్థమవుతుందని, మన గురించి మనం గొప్పలు చెప్పుకోవడం కాదని, పక్కన ఉన్న తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు చెబుతున్నారని, ఆయన చెప్పిన వాస్తవాలను తెలుగురాష్ట్రాల్లో ఉన్న ప్రజలంతా గమనిస్తున్నారని వెల్లడించారు.



# ఉప్పలపాడు, తెల్లబాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం


## ఏవో సుగుణా బేగం




**(షణ్ముఖ వెలుగు, నూజెండ్ల, జనవరి 29)**

నూజెండ్ల మండలంలోని వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ఉప్పలపాడు, తెల్లబాడు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంను మండల వ్యవసాయ అధికారిణి సుగుణా బేగం, ఉద్యాన శాఖ అధికారి షేక్ నబీ రసూల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంది, వరి, మిరప పంటలను క్షేత్ర సందర్శన చేసి, రైతులతో సమావేశం నిర్వహించారు. హెచ్ఓ నబీ రసూల్ మాట్లాడుతూ మిరప పంటలో తెల్ల నల్లి ఉధృతి వున్నట్లు గమనించారు. నివారణకు స్పైరోమైసిఫెన్ 1 మీ.లి లేదా డైఫెన్తురాన్ 1.25 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఏఓ మాట్లాడుతూ రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలకు సంబంధించి రైతులు ఈ పంట నమోదుతో పాటు ఈ-కేవైసి కూడా తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. వరి, కంది పంట ఉత్పత్తులు మద్దతు ధర పొందుటకు గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ఏలీషా, విహెచ్ఏ తేజస్వి, పశువైద్య సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.








# టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో అవార్డులు అందుకున్న అధికారులకు సత్కారం

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 29)**

ఈ నెల 26న జిల్లా కేంద్రమైన ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పొదిలి మండలంలోని పలువురు అధికారులు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారులుగా అవార్డులు అందుకున్నారు. అవార్డులు అందుకున్న పొదిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ టి వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి వేమన, తహశీల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, ఏ ఎస్ఐ టివి సత్యనారాయణలను టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ శాలువాలు కప్పి పూల బొకేలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గునుపూడి భాస్కర్‌తో పాటు మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, మైనార్టీ నాయకులు యాసీన్, వరికూటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.





# శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం

## శాస్త్రోక్తంగా శ్రవణా నక్షత్ర పూజలు:





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 29)**

శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం, చతుర్వేద పారాయణ, విష్ణు సహస్ర నామ పారాయణ జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి, తదితరులు పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# రెంటపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం



**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జనవరి 29)**

పుల్లలచెరువు మండలం రెంటపల్లి గ్రామంలో పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరమును నిర్వహించడం జరిగింది. పశు వైద్య శిబిరములో భాగముగా గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు తాపించటం జరిగింది. లేగ దూడలకి నులిపురుగు మందు తాపించటం జరిగింది. అనారోగ్యం గల పశువులను పరీక్షించి తగిన మందులు అందించారు. గర్భకోస పరీక్షలు, చుడి పరీక్షలు నిర్వహించారు. ఈ పశు వైద్య శిబిరంకు గ్రామ సర్పంచ్, మండల పశువైద్య అధికారి డాక్టర్ నాగుల మీరా, పశువైద్య సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తహసిల్దార్ సురేష్‌ను అభినందించిన చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 29)**

ప్రభుత్వ ఉద్యోగులు సమాజ హితం కోరి పనిచేసినప్పుడు ప్రజా హృదయాలలో నిలిచిపోతారని ఆ కోవకు చెందిన వారే వినుకొండ తహసిల్దార్ సురేష్ అని చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వర్లు అన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ నుండి ఉత్తమ తహసిల్దార్ అవార్డును అందుకున్న సురేష్ ను పూలమాలతో చైతన్య స్రవంతి సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సురేష్ మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో వృద్ధులకు మీరు చేస్తున్న సేవల గురించి వింటున్నానని, త్వరలో మీ వృద్ధాశ్రమాన్ని సందర్శిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ముఖ్యాని రామయ్య, అందరివాడు సద్దాం, గుమ్మడి పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com